RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 232 పేజీలు - 08 మంగళవారం 15 జులై 2025

## మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం: బిజెపి



తొలి అక్షరం/నల్లగొండ,జులై14:మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. బిసి రిజర్వేషన్లలో ముస్లింలనుచేర్చడాన్ని అంగీకరించబోమన్నారు. భారత్‌లోనే కాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లాలో కుటుంబ పాలన నడుస్తోందని రామచందర్ రావు ఆరోపించారు. కుటుంబ పాలనను పారదోలి మోదీ డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తున్నదని ధీమా వ్యక్తం చేశారు. మొదట యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ వెళ్లారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పర్యటించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లకు తను వ్యతిరేకం కాదని, మత పరమైన రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమని రామచందర్ రావు అన్నారు.

# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు



● పేదలకు సన్నబియ్యం ఊసే ఎత్తలే
● కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ
● కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి ● బీఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులకే ప్రాధాన్యం ● రైతులకు రుణమాఫీ...బోనస్ ఇచ్చిన ఘనత మాది ● కెసిఆర్ కట్టిన కాళేశ్వరం..కలేశ్వరంగా మారింది ● ఇందుకు వారిని అక్కడే ఉరితీసినా నష్టం లేదు ● నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ ● బిఆర్ఎస్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్




తొలి అక్షరం/నల్గొండ,జులై14:బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు- వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ మిగతాది 2లో...




## తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్

కొలీజియ సిఫార్సులతో రాష్ట్రపతి ముర్ము ఉత్తర్వులు

తొలి అక్షరం/న్యూఢిల్లీ,జులై14: తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు కొత్త ప్రధాన న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేశారు. కొలిజియం చేసిన సిఫార్సును మిగతాది 2లో...

## కృష్ణా, గోదావరి జలాల్లో వాటాకు పట్టు

- 16న జరిగే సమావేశంపై కసరత్తు


2లో



# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు

## కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం

● ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము
● ముగిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం

తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూలై 14:రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు నియమితు లయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో మిగతాది 2లో...

## కవిత త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతుంది: తీన్మార్ మల్లన్న

■ కవిత తొత్తుగా మారిన మేడిపల్లి సీఐ
■ ఎమ్మెల్సీ చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) విమర్శలు



2లో

## బిసి రిజర్వేషన్లకు కేంద్రంపై ఒత్తడి తెండి


2లో

- బిజెపి నేతలకు మంత్రి పొన్నం డిమాండ్

## వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు

☛ ఎపి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు
☛ వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం
☛ పాలేర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి,పొంగులేటి



తొలి అక్షరం/ఖమ్మం,జూలై14: కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలం పైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డు కోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీ-ఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజ మెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటిం చారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, మిగతాది 2లో...

## జస్టిస్ గవాయ్‌కు స్వల్ప అస్వస్థత

● ఢిల్లీలోని ఆస్పత్రిలో చేరిక

తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూలై 14: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే అతడిని ఆస్పత్రిలో చేర్చారు. తీవ్ర ఇన్ఫెక్షన్ కారణంగా దిల్లీలోని ఓ ఆస్పత్రిలో చేరినట్లు- అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆయన చికిత్సకు స్పందిస్తున్నట్లు తెలిపాయి. ఒకటి,రెండు రోజుల్లో విధులకు హాజరవుతారని పేర్కొన్నాయి. 12న హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ యూనివర్సిటీ- స్నాతకోత్సవంలో జస్టియ్ గవాయ్ పాల్గొన్నారు. ఆ తర్వాతే ఇన్ఫెక్షన్ బారిన పడినట్లు తెలుస్తోంది. అదేరోజు ఉస్మానియా విశ్వవి ద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన ' భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్' అనే అంశంపై జస్టిస్ గవాయ్ ప్రసంగం చేశారు. బాబాసాహెబ్ డా.బీఆర్ అంబేద్కర్ -రాజ్యాంగ సభ భారత రాజ్యాంగం' పేరిట పోస్టల్ కవర్‌ను విడుదల చేశారు. అక్కడి నుంచి ఢిల్లీ చేరుకున్నారు.

# కాలం కాదు.. కాంగ్రెస్ కాటేస్తోంది

కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్ర నిర్లక్ష్యం
రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాటు విమర్శలు


2లో

# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

(మొదటి పేజీ తరువాయి)

చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగుతున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ తదతరులు పాల్గొన్నారు.

# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు

(మొదటి పేజీ తరువాయి)

ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్ నియమితులయ్యారు. అలాగే తెలుగు రాష్ట్రానికి చెందిన గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగర్ రావు పదవీకాలం కూడా గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వలేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోకగజపతి రాజు గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు. జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరఫున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరఫున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ- చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. అదితి గజపతిరాజు ఇప్పుడు టిడిపి తరఫున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు. పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. ఇకపోతే ఎన్‌డిఎలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అశోకగజపతికి గవర్నర్ పదవి దక్కింది. చంద్రబాబు కీలకంగా వ్యవహరించి తన నమ్మిన బంటుకు గవర్నర్ పదవి ఇప్పించుకున్నారు.

# వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు

(మొదటి పేజీ తరువాయి)

కరెంట్, ప్రాజెక్ట్‌లు అని అభివర్ణించారు. కాంగ్రెస్ వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ-సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టు-బడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు- ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు-, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు-కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు-కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని అన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరువిడుదల చేస్తామని తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తున్నామని, రైతుభరోసా రైతులకు ఎకరాలకు రూ.12 వేలు అందించామని, రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- జమ చేశామని చెప్పారు. సన్న ధాన్యానికి క్వింటాళ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా బోనస్ ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# కాలం కాదు.. కాంగ్రెస్ కాటేస్తోంది

- కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్ర నిర్లక్ష్యం
- రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
- ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాట విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్, జూలై 14:** కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని బిఆర్ఎస్ నేత కెటిఆర్ మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ ఫైర్ అయ్యారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్న ది. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టు-కు చేరాయి. కానీ నేడు మేడిగడ్డ మరమ్మతులు చేయకుండా, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళు ఎత్తిపోసి సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వ్యవసాయంపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు శిక్ష వేస్తున్నది. కాంగ్రెస్ కుట్రలను చేధిస్తాం. తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతాం' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.




# తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించడంతో ఈ బదిలీ అమలులోకి వచ్చింది. సోమవారం విడుదల చేసిన కేంద్ర నోటిఫికేషన్ ప్రకారం నాలుగు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల బదిలీలు జరిగాయి. అందులో భాగంగా త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు నియమించారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌కు ఇది ఒక కీలక బాధ్యత. 2023 ఏప్రిల్ 11న ఆయన త్రిపుర హైకోర్టు సీఎంజేగా నియమితులయ్యారు. ఆయనకు పుట్టిన కోర్టుగా జార్ఖండ్ హైకోర్టు గుర్తింపు ఉంది. న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవం, తీర్పుల్లో ఆయన చూపిన నిష్పక్షపాతత, న్యాయశాస్త్రంపై గల లోతైన అవగాహన తెలంగాణ న్యాయవ్యవస్థకు తోడ్పాటును అందించనుందని న్యాయవర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# కృష్ణా, గోదావరి జలాల్లో వాటాకు పట్టు

## - 16న జరిగే సమావేశంపై కసరత్తు



**తొలి అక్షరం/హైదరాబాద్, జూలై 14:** కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సద్విని యోగం చేసుకోవాలని, న్యాయపరంగా రావాల్సిన నీటి వాటా ల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులతో పాటు- ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నారు. కృష్ణాతో పాటు- గోదావరి జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించుకోవటంతో పాటు-, ఇంతకాలం జరిగిన అన్యాయానికి శాశ్వతమైన పరిష్కారాలను సాధించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయన సూచనలతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ కు లేఖ రాశారు. ఈనెల 16న ఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రితో సమావేశమై తెలంగాణ నీటి వాటాల సాధనతో పాటు-, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు, నీటి కేటాయింపులు, కొత్త ప్రాజెక్టులకు పట్టుబట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. 'కృష్ణా నదీ జలాల వినియోగంలో ఇంతకాలం తెలంగాణకు తీరని ద్రోహం జరిగింది. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైంది. తెలంగాణకు 299 టీ-ఎంసీలు మాత్రమే నీటి వాటాకు అంగీకరించి ఏపీకి 512 టీ-ఎంసీలు కట్టబెట్టింది. శ్రీశైలం ఎగువన ఏపీ అక్రమంగా నిర్మించుకున్న ప్రాజెక్టులన్నింటికీ వంత పాడి, కృష్ణా నీళ్లను ఏపీ యధేచ్ఛగా మళ్లించుకుంటే మౌనం వహించింది. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణాపై నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఇవ్వకుండా అసంపూర్తిగా వదిలేసింది. అటు- గోదావరిపై తుమ్మిడిహెట్టిపై చేపట్టిన ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును రూ.11 వేల కోట్లు- ఖర్చు చేసిన తర్వాత పక్కనబెట్టింది. దానికి బదులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రూ. లక్ష కోట్లకు పైగా ప్రజాధనం దుర్వినియోగం చేసిందని ప్రకటనలో పేర్కొన్నారు.

# కవిత త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతుంది: తీన్మార్ మల్లన్న

- కవిత తొత్తుగా మారిన మేడిపల్లి సీఐ
- ఎమ్మెల్సీ చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) విమర్శలు




**తొలి అక్షరం/హైదరాబాద్, జూలై 14:** ప్రభుత్వ పెద్దలపై తీన్మార్ మల్లన్న విమర్శలు చేశారు. బిసి రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న తనపై కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి కార్యకర్తలు దాడి చేస్తే అండగా నిలవాల్సింది పోయి కవితకు మద్దతు తెలిపి తననే విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. పీర్జాదిగూడలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. తనపై తెలంగాణ జాగృతి జరిపిన దాడిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా స్వాగతించలేదని.. కానీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర కాంగ్రెస్ పెద్దలు ప్రెస్ మీట్ పెట్టి మరీ కవితకు అండగా నిలిచారని.. ఇంతకన్నా దరిద్రం ఇంకేం ఉంటుందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీకి కల్వకుంట్ల కవితకు అనధికారిక ఒప్పందం నడుస్తుందని మల్లన్న ఆరోపించారు. ఇటీవల ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకారం జరిగినప్పుడే కవిత సైతం మంత్రిగా ప్రమాణం చేసే అవకాశం ఉండేదని.. ఇది నిజమో కాదో కాంగ్రెస్ పెద్దలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కవిత కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైందని జోస్యం చెప్పారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ఆర్డినెన్స్ రాకంటే ముందే కవిత సంబరాలు చేయడం కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆమెకు అండగా నిలవడం చూస్తుంటే కవిత కాంగ్రెస్ ములాకత్ కావడం అని స్పష్టమవుతుందన్నారు. మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి ఎమ్మెల్సీ కవిత ఆదేశాల మేరకు పనిచేస్తున్నాడని, తనపై దాడి జరిగితే తనపైనే కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. సిఐ గోవింద్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిసిపికి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి సైతం ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ విషయంపై బిసి కమిషన్ సైతం స్పందించిందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# బిసి రిజర్వేషన్లకు కేంద్రంపై ఒత్తిడి తెండి

- బిజెపి నేతలకు మంత్రి పొన్నం డిమాండ్



**తొలి అక్షరం/హైదరాబాద్, జూలై 14:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఎందుకు ఆమోదించడంలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర భాజపా నేతలపై ఉందన్నారు. రాష్ట్రపతితో ఆమోదింపజేసి.. 9వ షెడ్యూల్‌లో చేర్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రివర్గం లేదా అఖిలపక్షం దిల్లీకి వచ్చేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపాలో ఉన్న బీసీ నేతలు వాళ్ల అధిష్ఠానంపై ఒత్తిడి పెంచాలి. బీసీల రిజర్వేషన్లకు అడ్డుపడే పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి. రిజర్వేషన్లపై భాజపా నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారు. తెలంగాణలో కులగణన చూసిన తర్వాతే కేంద్రం కళ్లు తెరిచింది. రాష్ట్ర ఒత్తిడితోనే కేంద్రం జనగణనతో పాటు కులగణనను ప్రకటించిందని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# అంబుజా సిమెంటు పరిశ్రమ నెలకొల్పాలని చూస్తే సహించేది లేదు

- అనుమతి కోసం ప్రయత్నిస్తే ఒక్క ఇటుక కూడా పేర్చనివ్వము
- పరిశ్రమ ఏర్పాటు చేయాలని చుస్తే మరో మహా పోరాటం తప్పదు
- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య




**తొలి అక్షరం/రామన్నపేట జులై 14:** రామన్నపేటలో అంబుజా ఆదాని సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని చూస్తే మరో మహా పోరాటం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతూ ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పవద్దని ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలంతా ముక్తకంఠంగా వ్యతిరేకించినా పరిశ్రమ ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించకుండా నిర్మాణం పేర్లు మార్చుకుంటూ మరో అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారని అలా చేస్తే ఒక్క ఇటుక కూడా పేర్చనివ్వమని అన్నారు. ప్రజారోగ్యం దెబ్బతింటుందని భావితరాల భవిష్యత్తు ఇబ్బందిగా మారుతుందని ప్రజలంతా ఆందోళన చేసి తిప్పి కొట్టిన అంబుజా సిమెంట్ పరిశ్రమ పెట్టాలని చూస్తే పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర స్థాయిలో తిరగబడతారని అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే అంబూజ సిమెంట్ పరిశ్రమను నెలకొల్పమని బహిరంగంగా ప్రకటించేలా, కాలుష్య పరిశ్రమ నెల కోల్పకుండా చూసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికార యంత్రాంగం చొరవ తీసుకోవాలని లేని పక్షంలో ఇతర రాజకీయ పక్షాలను,ప్రజలను కలుపుకొని సిపిఎం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు బహిరంగంగా చెప్పకుండా ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల నాయకులు గొరిగె సోములు,గాదె నరేందర్, నీల అయిలయ్య,నాగటి ఉపేందర్,పులి బిక్షం,తాళ్లపల్లి జితేందర్, గంటెపాక శివకుమార్, మునికుంట్ల లెనిన్,గంగాదేవి అంజయ్య,కన్నెబోయిన యాదయ్య, గుండాల ప్రసాద్, శానకొండ వెంకటేశ్వర్లు,గుణగంటి మల్లేశం, జల్లెల మల్లేశం పాల్గొన్నారు.

# రామన్నపేటలో వికలాంగుల వృద్ధుల సమావేశం

- విహెచ్పిఎస్ ఎంఆర్పిఎస్ ఆసరా పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా
- జులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో జరిగే పెన్షన్ దారుల సన్నాహక గర్జనను విజయవంతం చేయండి
- ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ



**తొలి అక్షరం/రామన్నపేట జులై 14:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో స్థానిక గెస్ట్ హౌస్‌లోవికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్పీఎస్), ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం విహెచ్పిఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ నోముల చిరంజీవి అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా:-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు,మరియు అన్ని రకాలైన ఆసరా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూజులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో నిర్వహించ తలపెట్టిన ఛలో పెన్షన్ దారుల జిల్లా సన్నాహక గర్జనకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ తెలుగు రాష్ట్రాల్లో పెన్షన్ లు పెరగడం వికలాంగుల హక్కుల పోరాట సమితి,ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గారి పోరాటాల ఫలితమే అని,వికలాంగులను ఇంటి వాళ్లే భారంగా భావించి దూరం పెట్టిన వారికి భరోసా గా నేను ఉంటా అని మంద కృష్ణ మాదిగ గారు పెన్షన్ పెరగాలని పోరాటం చేసిన గొప్ప నేత అని, పెన్షన్ లను పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన మాట ను నిలబెట్టుకోవాలని మానవతా కోణం లో ఆసరా లేని వారికి అండగా నిలవాలని వారు అన్నారు.ఆగస్టు 13 గర్జన విజయవంతానికి సన్నహాకంగా జులై 22 న జనగామ జిల్లా లో జరిగే జిల్లా సభ కు వృద్దులు వితంతులు వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో. నోముల క్రిష్ణ, ముత్యాల లింగయ్య లక్ష్మయ్య కొండగడప నరేష్ నల్ల రమేష్ కుమార్ నల్ల సాయిలు నల్ల యాదమ్మ లు పాల్గొన్నారు

# గురుకులాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి

- పేద విద్యార్థులు చదువుకునే గురుకులాల పట్ల రేవంత్ రెడ్డి నిర్లక్ష్య ధోరణి సరికాదు
- టిఆర్ఎస్వి నాయకులు వల్లమల్ల సూర్యప్రకాష్



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 14:**గురుకుల హాస్టల్ లో మరో విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరంయాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేటలోని జ్యోతిబాపూలే హాస్టల్‌లో ఐదో తరగతి చదువుతున్న సంధ్య అనే విద్యార్థిని ఆత్మహత్యకు కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమే కారణంపురుగుల అన్నం తినలేక అవస్థలు పడుతున్న చిన్నారులు కనీస సౌకర్యాలు లేని హాస్టల్లో ఉండలేక చివరికి ప్రాణాలు తీసుకోవడం గురుకులాల దుస్థితికి అద్దం పడుతోందిఇప్పటికే గురుకులాల్లో దాదాపు 90 మంది విద్యార్థులు వివిధ కారణాలతో మరణించినా ముఖ్యమంత్రి కి కనీసం సమీక్షా నిర్వహించాలనే సోయిలేకపోవడం సిగ్గు చేటుఇప్పటికైనా గురుకులాల్లో మోగుతున్న ఈ మరణమృదంగాన్ని ముఖ్యమంత్రి ఆపకపోతే తల్లిదండ్రుల శాపనార్థాలు తగిలి ఈ కాంగ్రెస్ సర్కారు కుప్పకూలడం ఖాయంఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో యూనిఫామ్స్ అందించకపోవడంతో, గత సంవత్సరం ఇచ్చిన యూనిఫామ్స్ తోనే పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులుఅనేక గురుకులాల్లో జనవరి నుండి భోజన బకాయిలు చెల్లించకపోవడంతో మెనులోని కీలక ఆహార పదార్థాల సరఫరా నిలిపివేసిన కాంట్రాక్టర్లు ఏం చేయాలో తెలియక అయోమయంలో పడ్డ రాష్ట్ర అధికారులుఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రభుత్వ బడులను గాలికి వదిలేసి ఇవాళ కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తుంది కార్పొరేట్ విద్యా మీద ఉన్నంత సోయి ప్రభుత్వ బడులపైన ప్రభుత్వ విద్య పైన లేకపోవడం సిగ్గుచేటు దుర్మార్గం తక్షణమే ప్రభుత్వ బడులకు మౌలిక సదుపాయాలు మరి బాత్రూమ్స్ టాయిలెట్స్ మరియు సరిపడా టీచర్లను రిక్రూట్మెంట్ తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే స్కూల్లో విద్యార్థులు దోమలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కనీసం బ్లీచింగ్ చల్లలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయ వసతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు అండగా నిలబడింది బిఆర్ఎస్ ప్రభుత్వంపేద విద్యార్థులు చదువుకునే గురుకులాల పట్ల రేవంత్ రెడ్డి నిర్లక్ష్య ధోరణి సరికాదుఇకనైన కళ్ళు తెరిచి తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్.

# నేరాలు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర ప్రధానం

**- టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 14:**నేరాల నియంత్రణలో భాగంగా మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు గట్ల మహేందర్ రెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ లు శివ, ప్రశాంత్ సిబ్బంది తో మహబూబాబాద్ టౌన్ లోని షాప్స్ యాజమాన్లకు సీసీ టీవీ కెమెరాలు పెట్టుకోమని వారికి నోటీస్ ఇవ్వనైనది. నోటీస్ వారికి అందిన తర్వాత 2- వారాల సమయంలో షాప్ లోపల మరియు ఇరువైపులా కెమెరాలు బిగించి నేరాలను నియంత్రించడానికి ఒకవేళ నేరం జరిగితే నేరస్తులను పట్టుకోవడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని సూచించినారు.

# రాష్ట్ర సెక్రటేరియట్‌లో ఆర్. కృష్ణయ్యకి ఘన సన్మానం

**- మంత్రి వాకాటి శ్రీహరి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో బీసీ నేతల వినూత్న సత్కారం**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 15:** డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు శ్రీ ఆర్. కృష్ణయ్య ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకాటి శ్రీహరి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మరియు బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.బీసీ హక్కుల సాధనలో తన జీవితాన్ని అంకితమిచ్చిన ఆర్. కృష్ణయ్య గారి సేవలను కొనియాడుతూ, బీసీ ప్రజల శ్రేయస్సు కోసం చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వం తరఫున అభినందించిన మంత్రి శ్రీహరి , త్వరలో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రకటించనున్నట్లు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, "బీసీ వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కై కృషి చేస్తున్న నాయకులు ప్రభుత్వం తరఫున సత్కరించబడడం గర్వకారణం" అని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలు తొలగించాలి

- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి,సిపిఐ బృందం లబ్ధిదారులతో కలిసి అడిషనల్ కలెక్టర్కు వినతి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 14:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం, ఇందిరమ్మ లబ్ధిదారుల తో కలిసి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్( స్థానిక సంస్థలు) ఇందిరమ్మ ఇండ్ల సమస్యలపై వినతి పత్రం అందించి సమస్యలను అడిషనల్ కలెక్టర్ కి వివరించడం జరిగింది.సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కోసం అనివార్యమైన నిబంధనలను తొలగించాలని సాంకేతిక సమస్యలతో ఇందిరమ్మ లబ్ధిదారులు ఇక్కట్లు పడుతున్నారని వారి సమస్యలను నివృత్తి చేసి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కోరారు. ముఖ్యంగా గత 10 ఏండ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేద ప్రజలందరికీ 58 జీవో కింద ఇంటి పట్టాలు ఇస్తామని అర్జీలు స్వీకరించి 10,000 పదివేల మంది మహబూబాబాద్ పట్టణంలో అప్లై చేసుకుంటే కేవలం ఒకసారి 650 మందికి మరొకసారి 625 మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఎన్నో ఏళ్లుగా రేకులు వేసుకొని బెంగళూరు పెంకతో ఇల్లు నిర్మించుకొని ఇబ్బందులు పడుతూ నివాసముంటున్న పేద ప్రజలకు పట్టాలు లేవు అనే సాకుతో ఇందిరమ్మ ఇల్లు అధికారులు మంజూరి చేయడం లేదన్నారు.2004 నుండి 2009 కాంగ్రెస్ ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారందరికీ నాడు ఇల్లు మంజూరి అయ్యాయని ఆపద్ధతిని నూతనంగా వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలన్నారు, ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేద ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఇంటి పన్ను వాటర్ బిల్స్, కరెంట్ బిల్స్ కడుతున్నారని వీరందరికీ ఎలాంటి నిబంధనలు లేకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు 67 గజాలలో మాత్రమే ఇంటి నిర్మాణం చేయాలని అధికారులు ఇలాంటి ప్రతిపాదనలను సడలించాలన్నారు 22వ వార్డులో దాన వీరన్న వద్దిచరన్ లబ్ధిదారులు ముగ్గుపోసుకున్నా కూడా ఒకరి అడ్రస్ మీద ఒకరి అడ్రస్ ఇలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారుఈ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులు వద్దిచరణ్,దార వీరన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, సహాయ కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న, వంగూరి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టుల ఐక్య వేదిక నూతన కమిటీ ఎన్నిక





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై14:**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన దళిత జర్నలిస్టు ఐక్యవేదిక సమావేశాని కటుకురి ప్రసాద్ ఆదేశాలమేరకు గౌరవ అధ్యక్షులు పస్తం సైదులు ఆధ్వర్యంలో 13 మందితో దళిత జర్నలిస్టుల నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అనంతరం గౌరవ అధ్యక్షుడు సైదులు మాట్లాడుతూ... దళిత జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దళిత జర్నలిస్టుల సమస్యలపై అనునిత్యం పోరాడుతూ దళిత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగాలని అన్నారు.పరిష్కారం కానీ దళిత జర్నలిస్టుల సమస్యల కొరకు పోరాటాలు నిర్వహించాలని అన్నారు. రానున్న రోజుల్లో దళిత జర్నలిస్టులకు అక్రిడేషన్ కమిటీలో అక్రిడేషన్, డబల్ బెడ్రూంల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దళిత జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు.అనంతరం నూతన మండల కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షులుగా వేర్పుల మహేష్, ప్రధాన కార్యదర్శిగా బందు మహేందర్,కోశాధికారిగా పస్తం సాంబ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బందు శ్రీధర్,వెల్తురు పూర్ణచందర్, జిలకర రాజు,పంతం సురేందర్, రాయిశెట్టి ఉపేందర్, రామ్మూర్తి ,చెడిపోక పోల్ రాజు,మంగళపల్లి నాగరాజు,వేలుగొండ రమేష్‌లు పాల్గొన్నారు

## రేషన్ కార్డ్ ప్రక్రియ నిరంతరం జరుగుతూనే ఉంటుంది

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్



**తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 14:** ప్రజలు ఎవరు అధైర్య పడవద్దు అని రేషన్ కార్డు ప్రక్రియ నూతన రేషన్ కార్డు మరియు కుటుంబ సభ్యుల చేర్పులు మార్పులు నిరంతరం జరుగుతూనే ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ తెలిపారు. ఈరోజే చివరి తేదీ అనేది కాదు నిరంతరం జరుగుతూనే ఉంటుంది ప్రభుత్వం తరఫున ఈ రోజు అధికారిక కార్యక్రమం పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. మీసేవ ద్వారా రేషన్ కార్డులు ఆన్లైన్ చేయడం నిరంతరంగా కొనసాగుతుంది దయచేసి వదంతులు నమ్మొద్దు. కాబట్టి దుర ప్రాంతాలలో ఉన్నటువంటి వారు లేదా ఇతర పనుల్లో ఉన్నటువంటి వారు అందరూ కూడా గమనించి అధైన పడవద్దు అని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుతున్నాము.

## గుంతలు పడ్డ రోడ్డును మారమ్మత్తు చేపిస్తున్న ఎస్సై పీ రాజు



**తొలి అక్షరం/దంతాలపల్లి జులై 14:** మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలంలోని స్థానిక మండల కేంద్రంలో దంతాలపల్లి నుండి సూర్యాపేట వెళ్లే రహదారి అక్కడ అక్కడ గుంతలు పడి వాహనాలకు,ప్రయాణికులకు ఇబ్బందిగా ఉందని గ్రహించిన స్థానిక ఎస్సై పి రాజు, తన సొంత ఖర్చులతో సిమెంట్ కాంక్రిట్ తోని గుంతలను మారమ్మత్ చేయించడం జరిగింది.తన మంచి మనసుకు స్థానిక ప్రజలు ఎస్సై ని అభినందనలు తెలిపారు. కానిస్టేబుల్ గణేష్లు ఉన్నారు.

## వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్యకు సన్మానం

### - ఫాదర్ కొలంబో హై స్కూల్ ప్రిన్సిపల్ ఫాదర్ థామస్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో వన ప్రేమికుడికి ఘన సన్మానం జరిగింది.మండల కేంద్రంలోని ఫాదర్ కొలంబో పాఠశాలలో ఈనాడు ఈటీవి ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవంలో పాల్గొన్న సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. గత కొన్ని సంవత్సరాలు నుండి ప్రతి గ్రామంలో అనేక మొక్కలు నాటి వన ప్రేమికుడిగా గుర్తింపు పొందినట్లు నెక్కొండ మండల ఎస్సై మహేందర్ వివరించారు. ఆయన సేవలు మరెన్నో గ్రామాలకు విస్తరించాలని, వ్యవసాయ అధికారి ఏ,నాగరాజు సూచించారు. ప్రతి విద్యార్థి ఆయనను ప్రేరణగా తీసుకొని మొక్కలు నాటాలని ఫాదర్ కొలంబో పాఠశాల కరెస్పాండెంట్ థామస్ రెడ్డి సూచించారు.

## పాఠశాల భవనం నాల్గవ అంతస్తు నుండి దూకి ఐదో తరగతి విద్యార్థినీ మృతి

### - మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాల తూప్రాన్ పేటలో

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 14:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ గ్రామంలో గల మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాల భవనం నాల్గవ అంతస్తు నుండి దూకి ఐదో తరగతి అమ్మాయి సంధ్య (10) మృతి.విద్యార్థిని మహబూబ్ నగర్ జిల్లా విఠలపురం గ్రామస్థురాలు.ఆదివారం రోజున ఉదయం అమ్మాయిని హాస్టల్కి పంపిన తల్లిదండ్రులు రాత్రి స్టడీస్ తర్వాత భవనంపై నుండి దూకి మృతి తెల్లవారుజామున చూసిన వాచ్ మెన్.ఆత్మహత్య వివరాలు తెలియాల్సివుంది.విచారణ చేయపడుతున్న పోలీసులు.



## మధ్యాహ్న భోజనం కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ డిమాండ్



**తొలి అక్షరం/నరసింహుల పేట జులై 14:** మధ్యాహ్న భోజనం బిల్లు వెంటనే చెల్లించాలి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గుణగంటి మోహన్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. నెలల తరబడి గుడ్లు బిల్లులు వంట బిల్లులు వేతనాలు ప్రభుత్వం సక్రమంగా విడుదల చేయని కారణంగా మధ్యాహ్న భోజన కార్మికులు నరక యాతనలు అనుభవిస్తున్నారని అన్నారు. గత మూడు నెలల గుడ్లు బిల్లులు,మూడు నెలల వంట బిల్లులు, ప్రభుత్వం విడుదల చేయాలని అన్నారు.వంట బిల్లుల సమస్యలపై అనేక ఆందోళనలు,సమ్మెలు నిర్వహిస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయకపోతే మరో సమ్మెకి కార్మికులు వెళ్ళవలసి వస్తుందని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మధ్యాహ్నం భోజనం పెండింగ్ బిల్లులు మొత్తం వంట కార్మికులకు చెల్లించాలనిఅయిన డిమాండ్ చేశారు

## 700సంవత్సరాల మహాశివుడి ఆలయ పురోగతికి నాగన్న యాదవ్ ముందడుగు..

- రాజోలు గ్రామంలో అభివృద్ధికి

అన్ని విధాల సహకరిస్తున్న మేకల నాగన్న యాదవ్



**తొలి అక్షరం/కొరివి జులై 14:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం గ్రామం రాజోల లో పురాతనమైనటువంటి సుమారు 700 సంవత్సరాల క్రితం కాకతీయులు రాయితోకట్టిన పురాతనమైనటువంటి పరమ శివుడి దేవాలయం శిథిలావస్థలో ఉన్న సంగతి మనందరికీ తెలిసినదే,శివాలయ వీధిలో ఉన్న భక్తులందరూ ఆలయ పరిస్థితి ని,మేకల నాగన్న దృష్టికి తీసుకురాగా వారు స్వయంగా శివాలయ దేవాలయానికి వచ్చి, భక్తులతో మాట్లాడి శివాలయాన్ని సందర్శించి,సొంత ఖర్చులతోజెసిబి తో శివాలయం మొత్తాన్ని శుభ్రం చేపిస్తానని బాధ్యత తీసుకోవడం జరిగింది,అన్నమాట ప్రకారం ఈరోజు సోమవారం రోజున బాగు చేయించిన నాగన్న.. మాట ఇచ్చిన వెంటనే అమలు చేసే చూపించే వ్యక్తి మా నాగన్న అంటున్న ప్రజలు, ప్రజలు ఆనందంతో శివుని ఆశీస్సులు మరియు గ్రామ ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ నీకు ఉంటాయని, గ్రామ ప్రజలు అన్నారు.అలాగే పురాతమైన దేవాలయాన్ని బాగు చేయించి,అంగురంగు వైభవంగా శివాలయం ప్రత్యేక పూజలు అందుకోవాలని ప్రజలు అన్నారు, మాటేస్తే మాట తప్పని నైజం మా మేకల నాగన్న అని కాలనీ వాసులు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు,ఊరు అభివృద్ధికి నా సాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మేకల నాగన్న తెలిపారు



## రైతులతో కలిసి సుద్దరేవుల కట్టు వాగును సందర్శించినా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**తొలిఅక్షరం/నర్సంపేట జూలై 14:** చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామా పర్యటనకు వెళ్లిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ని ఆ గ్రామ రైతులు కలిసి వారికి ప్రతి సంవత్సరం ఎదురయ్యే అతి పెద్ద సమస్య గురించి తెలియజేశారు, వారి సమస్య తెలుసుకుని ఆ రైతులతో కలిసి సుద్దరేవుల కట్టు వాగును సందర్శించి,ఆ రైతుల సమస్యను అడగగా సుద్దారేవుల కట్టు వాగుపైన వంతెన నిర్మాణం లేక పాపయ్యపేట గ్రామం ఆ చుట్టూ 5 గ్రామా పంచాయితీల రైతులు సుద్దరేవుల కట్టు వాగు దాటి వ్యవసాయ పనులను చేసుకోవాలి వారి యొక్క వ్యవసాయ భూములు అన్ని సుమారు 600 ఎకరాలు వాగుకు అవతలి వైపు ఉన్నాయి,ఇక్కడ వంతెన నిర్మాణం లేక పోవడంతో పొలం పనుల కోసం వాగు దాటే క్రమంలో మృత్యువాత పడటం జరిగింది,అయినా అప్పటి పాలకులు స్పందించలేదు,ఇప్పటి పాలకులు కూడా పట్టించుకోలేదు అని రైతులు చెప్పడంతో వెంటనే ఆ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వెంటనే అక్కడ వంతెన నిర్మాణం చెయ్యాలని కోరారు వంతెన నిర్మాణం లేక ఆ రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని వెంటనే అక్కడ వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/మరిపెడ జులై 14:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం వనవాసపు సత్తిరెడ్డి అనే వ్యక్తి మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న గుండెపుడి గ్రామ మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి మృతుడి గృహానికి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం ఫోటోకి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు వారి వెంట గ్రామ నాయకులు మాజీ ఎంపీటీసీ వడ్లకొండ బాబు వడ్లకొండ వెంకన్న నాగనబోయిన నరసయ్య గంటల సోమిరెడ్డి గొర్ల శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో కోతులు బాబాయ్ కోతులు

- మనసులపై ఎగబడి కరుస్తున్న కోతులు
- గత నెల రోజుల క్రితం సుమారు 20 మందిపై కోతులుదాడి
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు...



**తొలి అక్షరం/నరసింహుల పేట జులై 14:** మండలం కేంద్రంతో పాటుశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తోపాటు వివిధ గ్రామాలలో తండాలలో కాలనీలో కోతుల బెడతతో జనం బెంబేలెత్తిపోతున్నారు. రోడ్లపై గుంపులు గుంపులుగా తిరుగుతుండంతో నడవాలంటేనే భయపడుతున్నారు. రోజంతా ఇళ్లలోనే తిష్టవేసి సరుకులు చిందర వందరగా పడేసి ఎత్తకుపోతున్నాయి. కోతులను బయటకు తరిమేందుకు ప్రయత్నిస్తే ఇంట్లో జనాలపై దాడి చేస్తున్నాయని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడద రోజురోజుకూ తీవ్రంగా పెరగడంతో సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. రద్దీ ప్రదేశాల్లో సైతం కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలు వద్ద కూడా కోతులు ఉంటుండటంతో స్థానికులు భయాందోళనకు గురౌతున్నారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, చిన్నపిల్లలు రోడ్ల పైకి రావాలంటే భయపడి బిక్కుబిక్కుమంటూ ఇళ్లల్లోనే ఉంటున్నారు. ఇటీవల కోతులు దాడి చేయడంతో కొందరు ఆసుపత్రి పాలైన సంఘటనలు కూడా ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి విముక్తి కలిగించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## గ్రీన్ ర్యాలీ నిర్వహించిన గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు




**తొలి అక్షరం/నర్సంపేట జులై 14:** నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు మొక్కలు నాటండి - పర్యావరణాన్ని కాపాడండి అనే నినాదంతో అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ రోడ్డు చౌరస్తా వరకు భారీ గ్రీన్ ర్యాలీని నిర్వహించారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ..రోజురోజుకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని దానిని నివారించే మార్గాలను అన్వేషించాలని తెలిపారు. పర్యావరణ కాలుష్యం పెరిగి భవిష్యత్తులో మనం పీల్చే గాలిని కూడా కొనుక్కోవాల్సిన పరిస్థితులు వస్తాయని అన్నారు. ఈ పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలంటే చెట్లు నాటడం ఒకటే సరైన మార్గమని అన్నారు. ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ పుట్టినరోజున తప్పకుండా ఒక మొక్కను నాటి దానిని పర్యవేక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పవన్, పూర్ణచందర్,రాజు, రాధా, వీరన్న, అజయ్,మహేష్,సోనీ, శంకర్, మహేందర్, హుస్సేన్,కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీలకు అధిక నిధులు సమకూర్చుతున్నది కేంద్ర ప్రభుత్వమే

- రాణా ప్రతాప్ రెడ్డి వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/నర్సంపేట జూలై 14:** చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో మండల ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్ష్యంలో పాపయ్యపేట గ్రామం,అమ్రుతండా వాసులు కోరే మల్లేశం,మెర్గు స్వామి,మెర్గు రాములు,మెర్గు నవీన్,లావుడ్యా రమేష్,తేజావత్ సురేష్,బోడ కృష్ణ,బోడ లక్ష్మణ్,బోడ సాగర్,బోడ వెంకన్న,బోడ శ్రీను తదితరులకు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ఈనాడు పల్లెలు ఈ మాత్రం పరిశుభ్రంగా ఉండాడానికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణం రేషన్ బియ్యం అయినా,రైతులకు అతి తక్కువ ధరకు యూరియా బస్తా దొరకడంలోనైనా,రైతులకు పెట్టుబడికి డబ్బులు ఇవ్వడంలోనైనా,గ్రామాలలో శ్మశానా వాటికలు నిర్మించడంలోనైనా,పల్లె ప్రకృతివనం,డంపింగ్ యార్డులు,సీసీ రోడ్ల నిర్మాణం,వీది లైట్ల ఏర్పాటైన ,పి ఎం జి ఎస్ వై , ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్, నిధుల ద్వారా అనేక రోడ్ల నిర్మాణ అభివృద్ధి పనులను చేపట్టింది,ఇంకా మరెన్నే అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వామే నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్,సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు,మండల ప్రధాన కార్యదర్శి మురహరి విజయ్,మండల కార్యదర్శి కొండ్లే లక్ష్మీ నారాయణ,బూత్ అధ్యక్షులు మారాటి ఉప్పలయ్య,మెర్గు యాకయ్య,కోటగిరి నారాయణ, సర్దార్ లాల్,పాల్తీయ శశీందర్,కాటి హరీష్,పడిదం హరికృష్ణ, సంతోష్, వెంకన్న,నరేష్,శ్రీనాథ్ ,భీంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## డప్పులు పంపిణీ చేసిన వైఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 14:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలులో ప్రజా సేవకుడు,పేదల పెన్నిధి, మోటకొండూరు మండల అభివృద్ధి ప్రధాత,వైఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి వైఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 మందికి డప్పులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మనబోలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం, ఆదిజాంబవ నాయకులు మరియు గ్రామ పెద్దలు శీలా బాలక్రిష్ణ, క్యాసాగాళ్ల స్వామి, చందు,శిగ స్వామి,రాంరెడ్డి,విఠల్ రెడ్డి,బీస నరహరి,చిరంజీవి, ప్రవీణ్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# చల్లా గోదాంలను సందర్శించిన నెక్కొండ గ్రామపంచాయతీ ఈవో సదానందం

● లక్క పురుగులతో నెక్కొండ ప్రజలు సతమతం





**తొలి అక్షరం/నెక్కొండ జూలై 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో చల్లా గోదాముల యాజమాన్యంపై అసహనం వ్యక్తం చేసిన గ్రామపంచాయతీ ఈవో సదానందం. నెక్కొండ మండలం కేంద్ర ప్రజలు ఎదుర్కొంటున్న లక్కపురుగుల సమస్యను నామ మాత్రంగా చూస్తున్న చల్లా గోదాం యాజమాన్యానికి ఇప్పటికే చాలాసార్లు లక్క పురుగుల నివారణకు పలు సూచనలు ఇచ్చినప్పటికీ, వాటిని పట్టించుకోకుండా అలసత్వం ప్రదర్శిస్తున్న చల్లా గోదాం యాజమాన్యంపై నెక్కొండ ఈవో సదానందం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవో సదానందం గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి గోదాములను సందర్శించిన సందర్భంగా రెండు నిమిషాలు కూడా నిలబడలేని పరిస్థితిలో లక్క పురుగుల ప్రభావం ఉందన్నారు. లక్కపురుగుల నివారణకు తగిన చర్యలు తీసుకోకపోతే నోటీసులు ఇచ్చి తగిన చర్యలు తీసుకుంటామని, గోదాం యాజమాన్యాన్ని సిబ్బందిని హెచ్చరించారు. నెక్కొండ మండల కేంద్రంలోని ప్రజలను ఊపిరాడకుండా సతమతం చేస్తున్న, లక్క పురుగులు ఆహార పదార్థాల పైన తిను బండారాలపైన రెక్కల పురుగులు వాడడంతో ప్రజలు ఆహార పదార్థాలను నష్టపోవడంతో పాటు, ప్రజల ఆరోగ్యాలు కూడా చెడిపోయే విధంగా చల్లా గోదాముల నిర్వహణ ఉందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. లక్క పురుగుల నుండి ప్రజలు ఆరోగ్యాలను కాపాడాలని ,నెక్కొండ మండల ఈవోకు వినతిపత్రం అందజేయడం జరిగింది.

# చౌటుప్పల్‌లో బీసీ ధర్నా వాల్ పోస్టర్ విడుదల



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 14:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో సోమవారం రోజున బీసీ ధర్నా వాల్ పోస్టర్లు విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మంగళవారం(జూలై 15)నాడు హైదరాబాదులో ఇంద్ర పార్క్ దగ్గర మహాధర్నా బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను బిసి అన్ని రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘాల నాయకులు తాజా మాజీ బీసీ ప్రజాప్రతిని వార్డు సభ్యులు సింగల్ విండో డైరెక్ట్ సర్పంచులు ఎంపీటీసీలో జడ్పిటిసి మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు జిల్లా పరిషత్ చైర్మన్లు ఎమ్మెల్యేలు ఎంపీలు విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్డినెన్స్ ఇవ్వడం ఏ విధంగానూ చట్టబద్ధత కల్పించినట్లు కాదు. బీసీలను మోసం చేయడానికి ఇది మరో రూపం మాత్రమే.పార్లమెంటు ద్వారా రాజ్యాంగ సవరణ చేయించి బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చడం ఒక్కటే పరిష్కారం. ఆ ప్రయత్నం చేయకుండా ఏమి చేసినప్పటికీ బీసీలను మోసగించడం తప్ప మరేం కాదు. అందుకు ముఖ్యమంత్రి రాజకీయ డ్రామాలు పక్కనపెట్టి తమిళనాడు తరహాలో తక్షణమే అన్ని రాజకీయ పార్టీలతో కూడిన అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి రాజకీయంగా ఒత్తిడి చేస్తేనే సాధ్యమవుతుంది అన్నారు. బీసీ నాయకులు నాగయ్య, కొత్త పర్వతాలు యాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, చిన్నం బాలరాజు కురుమ, సిద్ధగొని శ్రీనివాస్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, గంగదేవి రమేష్ బాబు ముదిరాజ్, చెవగొని మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా వనమహోత్సవ వేడుకలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 14:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం మరియు అనేక ఆర్థిక మరియు సామాజిక ప్రయోజనాలను అందించడం వంటి చెట్ల ప్రయోజనాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఆ తర్వాత ఉపాధ్యాయులు విద్యార్థులు పర్యావరణ సంరక్షణ గురించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఘు అఖిల మాట్లాడుతూ చెట్ల మొక్కలను నాటండి వాటిని కాపాడే బాధ్యత కూడా తీసుకోవాలని కోరారు . అటవీకరణను ప్రోత్సహించడంతో పాటు , సామాజిక బాధ్యత భావాన్ని సృష్టించడం మరియు పర్యావరణాన్ని జాగ్రత్తగా చూసుకోవడానికి విద్యార్థులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. పర్యావరణంపై సానుకూల ప్రభావం చూపే ఈ వేడుక మా పాఠశాలలో జరుపుకున్నందుకు ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ అఖిల హర్షం వ్యక్తం చేసారు.

# వరుణదేవుడి కరుణించాలనీ శివలింగానికి జలాభిషేకం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామంలో సోమవారం రోజున వర్షాభావ కారణంగా పంటలు వేయక పోవడంతో రైతులు, ప్రజలు చాలా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నందున వారి కష్టాల నుంచి గట్టెక్కేందుకు వరుణ దేవుడిని కరుణించి వర్షాన్ని కురిపించేలా చేయాలని రైతు కుటుంబాలు, గ్రామవాసులు అందరూ శివాలయంలో శివలింగముపైన జలాభిషేకం చేసి తమకు తోచిన విధంగా పూజలు చేయడం జరిగింది.ఆలయంలోని పూజారి వేప నరసింహ మూర్తి పంతులు. వారి సూచనలను అనుసరించి మేదలిన మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బహదూర్ పేట-చిన్న కందుకూరు బాట సమస్యను పరిష్కరించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

● పెద్ద ఎత్తున కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించిన రైతులు ప్రజలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో గత కొన్ని రోజులుగా బహదూర్ పేట మరియు చిన్న కందుకూరు బాట అక్రమనకి గురై ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య స్వయంగా వచ్చి సమస్య పరిష్కరించినారు. స్వయంగా వచ్చి సమస్యను పరిష్కరించిన బీర్ల ఐలయ్యని బహదూర్ పేట రైతులు ప్రజలు పెద్ద ఎత్తున కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బహదూర్ పేటని మరింత అభివృద్ధి చేస్తానని బీర్ల ఐలయ్య తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఏజాస్,బహదూర్ పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్,వట్టిపల్లి సిద్దిమల్లయ్య, వట్టిపల్లి సిద్దిరాజు, కూళ్ల నర్సింహులు, కూళ్ల సిద్దులు, వస్పరి స్వామి, వట్టిపల్లి లక్ష్మణ్, వార్డ్ కూళ్ల సత్తయ్య, కమ్మంపల్లి శివకుమార్, పర్వ నరేష్, వట్టిపల్లి వినయ్, ఊత పవన్, మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# నీటి సమస్యను పరిష్కరించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో గత వారం రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తలెత్తిన నీటి సమస్యను ఆలేరు ఒకటవ వాడు మాజీ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్పు మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి తెలియజేయడంతో స్పందించి ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ని ఫీల్డ్ మీదికి పంపించి వెంటనే సమస్యను పరిష్కరించమని ఆదేశించడం జరిగినది. వెంటనే స్పందించిన కమిషనర్ కాలనీ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యను విని సిద్ధంకి జగన్మోహన్ రెడ్డికి సంబంధించిన బోరును లీజుకు మాట్లాడి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించడం జరిగినది. ఈ సమస్య తెలియడంతో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ కమిషనర్తో పాటు వార్డులో పర్యటించడం జరిగినది. నీటి సమస్యను వెంటనే పరిష్కరించి నందుకు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. వార్డు సమస్యలు విన్నవించిన కాలనీ వాసులు దోనకొండ కృష్ణ, శివ, యాదగిరి, ఉప్పలయ్య, సాయి, మధు, శోభ, శ్రీలత, రవి,తదితరులు ఉన్నారు.

# ఇరు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెసు నాయకులు యెల్లంల సంజీవరెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 14:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మాటూర్ గ్రామనికి చెందిన మంతపూరి ఉప్పలయ్య మరియు జంపాల భారతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో సోమవారం రోజు వారి ఇరువురు కుటుంబాలకు చెందిన సభ్యులను పరామర్శించి ఒక్కోక్క కుటుంబానికి 5000/- రూ,,ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో తన వెంట మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఆనంతుల లక్ష్మారెడ్డి,ఉప అధ్యక్షుడు మాటూరి రాజు, మాజీ సర్పంచ్ జెన్నె సిద్ధులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బంద్రు సిద్ధులు,బైరపక ఉపలయ్య, బైరపాక పరుశురాములు,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరుకాల గణేష్ ,మంతపురి నరేందర్, ఎరుకల విగ్నేష్, బైరపాక సతీష్, సందేపల్లి శ్రీకాంత్, సందేపల్లి శ్రీనాద్, మంతపురి ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురువాలని స్వయంభూ శంభు లింగేశ్వర స్వామికి జలాభిషేకం

● బతుకమ్మ , చుట్టూ కాముడు ఆట పాటతో వరుణ దేవుణ్ణి పిలుస్తున్న మహిళలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 14:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గ్రామంలో వర్షాలు కురువాలని వరుణ దేవుని కటాక్షం చోల్లేరుపై ఉండాలని స్వయంభూ శంభు లింగేశ్వర స్వామికి జలాభిషేకం చేసి వర్షాలు రావాలని మొక్కులు మొక్కుకున్నారు . అనంతరం చుట్టూ కాముడు , బతుకమ్మ ఆట పాటలతో వరుణ దేవుణ్ణి పిలిచారు . ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు తోటకూర అనురాధ , మాజీ సర్పంచ్ తోటకూర బీరయ్య , మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కొక్కలకొండ అరుణ , కురుమ సంఘం అధ్యక్షులు తోటకూర యాదయ్య , పి ఏ సి ఎస్ డైరెక్టర్ గడ్డమీది శ్రీనివాస్ , టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు బద్దెగళ్ల భిక్షపతి , మాజీ వార్డు సభ్యులు చిన్నం శ్రీకాంత్ , బి ఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఈదులగంటే శ్రీశైలం , మాజీ వార్డు సభ్యురాలు లావణ్య , మల్లయ్య , భిక్షపతి , కృష్ణవేణి , ఇందిరమ్మ , వసంత , కళమ్మ , సరస్వతి , రమ్య, ఆరె మంజుల, ఆరె కల్పన తదితరులు పాల్గొన్నారు .



# మనిషి తన స్థోమతకు తగ్గట్టుగా కొంత దానం చేయాలని అదే మనకు పుణ్యం

- పద్మశాలి సంఘం అధ్యక్షుడు తొర్ర విష్ణు నేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త తొర్ర విష్ణు నేత- వాణి దంపతులు జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సీతారామ పురంలోని ప్రేమసదనం అనాధ వృద్ధ శరణాలయంలో తొర్ర విష్ణు మామా గారైన కీర్తిశేషులు పెండెం సోమయ్య జ్ఞాపకర్థంగా నిత్యావసర సరుకులను అందజేశారు . ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ ప్రతి మనిషి తన స్థాయి తగ్గట్టుగా ఎంతో కొంత దానం చేయాలని అదే మనతో పుణ్యం అని అన్నారు . ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# దత్తాయపల్లి గ్రామంలో కల్లును పరీక్షించిన ఎక్సైజ్ సిబ్బంది




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 14:** యాదాద్రి తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని కల్లును పరీక్షించిన ఎక్సైజ్ ఎస్ఐ మరియు కానిస్టేబుల్స్ కల్లును పరీక్షించగా స్వచ్ఛమైన కళ్ళు అని నిర్ధారించడం జరిగింది. ఇలాంటి స్వచ్ఛమైన కల్లు తాగడం వల్ల ఆరోగ్యానికి మంచిదని కల్తీ కళ్ళు తాగడం వల్ల ఆరోగ్యానికి హానికరం కలుగుతుందని కల్తీకల్లు తాగకూడదని తెలియజేసిన ఎక్సైజ్ సిబ్బంది జరిగింది.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివలింగానికి జలాభిషేకం

- నిర్వహించిన ఆలయ కమిటీ చైర్మన్ గుండెగాని అయిలయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రోజున వరుణ దేవుని కటాక్షం కోసం వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతులు పాడి పంటలతో ఆనందోత్సవాలతో ఉండాలని స్వామి వారికి పెద్ద ఎత్తున జలాభిషేకం చేసిన మహిళలు. విజయవంతమైన దేవాలయ పూజారి బాల గంగాధర్ పంతులు, ఆలయ కమిటీ చైర్మన్ గుండెగాని అయిలయ్య గౌడ్, మరియు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అఖిల పక్ష నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల సభ్యులు, మహిళలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికి కీడు.. ఊరంతా ఖాళీ

**తొలి అక్షరం/నర్సింహులపేట,జులై14 :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వంతడపల గ్రామంలో ఇటీవల కాలంలో నెల తిరగకముందే ఎవరో ఒకరు వివిధ కారణాలతో మృత్యువాత పడుతున్నారని స్థానికుల్లో అలజడి మొదలైంది.వరస మరణాలతో బెంబేలెత్తిన గ్రామ జనం ఊరికి కీడు సోకిందని కొంత మంది భావించి ఒక రోజంతా ఊరికి దూరంగా ఉండాలని గ్రామ పెద్దలు పండితుల సూచన మేరకు..సూర్యోదయానికి ముందే లేచి వనభోజనాలకు వెళ్లారు.గ్రామస్తులు ఊళ్లో లేకపోవడంతో ఒక్కసారిగా మూగబోయింది.కొంతమంది గ్రామ ప్రజలు కీడు ఏమి లేదని కొట్టి పారేస్తుండడం గమనార్హం.

# నూతనంగా వచ్చిన సీఐ, ఎస్సై, హెడ్ కానిస్టేబుల్‌లను కలిసి శాలువాలు కప్పి సన్మానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 14:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కుర్ మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా వచ్చిన సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై కొమ్మినేని సతీష్, హెడ్ కానిస్టేబుల్ నరసింహలను బిఆర్ఎస్ నాయకులు సోమవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి శాలువులు కప్పి సన్మానించడం జరిగింది. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము సైదులు, మోత్కూరు మున్సిపాలిటీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రమేష్, పల్లె నవీన్, మాట్లాడుతూ రోడ్లపై మైనర్ టూ వీలర్, ఫోర్ వీలర్, వాహనాలు నడపకుండా, చర్యలు తీసుకొని ప్రమాదాలు, నివారించాలని కోరారు. మండలాలలో గంజాయి గుట్కా అమ్మకాలు జరగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది.

# తాటిపాముల విష్ణువర్ధన్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి

**- యువకుడి అంతిమయాత్రలో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ మారం రాము**




**తొలి అక్షరం/నెక్కొండ జూలై 14:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన యువకుడు తాటిపాముల విష్ణు వర్ధన్ , ప్రమాదవశాత్తు మృతిచెందగా వారి మృతి పట్ల సంతాపం తెలిపి, ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్న. పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మరియు అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, చల్లా కిషన్ రెడ్డి, రావుల భాస్కర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి యాకయ్య, సీనియర్ నాయకులు గరికపాటి కృష్ణారావు, మాజీ వార్డు మెంబర్ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట సాంబయ్య, మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, గుద్దేటి దామోదర్, కొయ్యడి శ్రీనివాస్, పాకలపాటి రవిబాబు, భూపతి వీరన్న, మూడ్ రాజు, మూడ్ శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: నర్సింహులపేట పోలీసులు



**తొలి అక్షరం/నర్సింహులపేట,జులై14:** మండలంలోని జయపురం గ్రామంలో నర్సింహులపేట పోలీస్ ల ఆధ్వర్యంలో మహబూబాబాబ్ జిల్లా పోలీస్ జాగృతి బృందం వారిచే సోమవారం రాత్రి కళాజాత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జాగృతి బృందం సభ్యులు సతీష్ మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.మూఢనమ్మకాలు డయల్ 100,సీసీ కెమెరాల ఉపయోగాలు,చైన్ స్నాచింగ్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సాంకేతిక అంశాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,యువత మద్యం మత్తులో జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉంటున్నామని నర్సింహులపేట పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాగృతి సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# డయల్ యువర్ డీఎం

**- షాద్‌నగర్ ప్రజలకు రేపు అవకాశం**

**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 14:** షాద్‌నగర్ పట్టణ, పరిసర గ్రామాల ప్రజల సౌకర్యార్థం మంగళవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు షాద్‌నగర్ డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ సమయంలో ప్రజలు తమ సూచనలు, సలహాలు, ఫిర్యాదులను నేరుగా డిపో మేనేజర్‌కు ఫోన్ ద్వారా తెలియజేయవచ్చు. ఆసక్తి గల ప్రజలు 9959226287 నంబర్‌కు కాల్ చేసి తమ అభిప్రాయాలను పంచుకోవచ్చు. ఈ అవకాశాన్ని షాద్‌నగర్ పట్టణ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మీడియా సమావేశం





**తొలిఅక్షరం/నర్సంపేట జులై 14:** నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన జిల్లా వరంగల్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత ప్రాముఖ్యతను తగ్గించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అని నర్సంపేట లో బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలొ వచ్చిన వందల కోట్ల నిధుల పనులను ఆపి పాత పనులను ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సొంత కాంట్రాక్ట్ గా మార్చుకుంటున్నారు అని.వంద శాతం తండాలలో కొన్ని కోట్ల బిటి రోడ్ల పనులు రద్దు చేశారని అవగాహన లేని ప్రభుత్వం తీరు వల్ల రైతు రుణ మాఫీ పూర్తి కాలే చేయలేక పోయారని.అధికార పార్టీ ఎమ్మెల్యే ఒక్క పని కూడా చేయలేదు అని అన్నారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు పేరిట కాంగ్రెస్ పార్టీ వసూలుతో దోపిడీ చేస్తున్నారని.వడ్లబస్తాకి 5 కిలోలతో రైతుల దగ్గర దోపిడీ చేసిన చేస్తున్నారని.అధికార కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లాలో కుక్కల పోటీ తో అభివృద్ధి శూన్యం మన రాష్ట్రంలో వరంగల్ జిల్లాకు ప్రాముఖ్యతను తగ్గించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యేలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులను రద్దు చేస్తుందనీ.గత ప్రభుత్వం లో మంజూరు చేసిన అభివృద్ధి పనులను కోరి తెచ్చుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మార్పు పేరుతో రద్దు చేస్తూన్నారు.అలాగే గ్రామం లో మధ్యలో కనెక్టివిట్ కోసం మంజూరు చేసిన రోడ్లను మార్పు పేరుతోఅభివృద్ధి అడ్డుకుంటు న్నారు అని అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల పోరు కుక్కల కొట్లాట గా మారిందనీ సొంత కాంట్రాక్ట్ పనుల కోసం పాత పనులను రద్దు చేసి వాటినే కొత్తగా మంజూరు అంటూ ప్రచారం చేసుకుంటు లీగల్ గా అగ్రిమెంట్ చేసుకున్న పనులను ఎందుకు రద్దు చేస్తూన్నారు.అన్నారు అదేవిధంగా మార్పు అంటే పాత పనులు రద్దు చేసి మీ సొంత కాంట్రాక్ట్ కంపెనీకి అగ్రిమెంట్ చేసుకోవడమేనా అని ప్రశ్నించారు.గతంలో రెండో విడత నష్టపరిహారం కోసం మంజూరు చేసిన నిధులను విడుదల కోసం ప్రయత్నం చేసి రైతులను ఆదుకోండి.అది చాత కాదు కానీ పనులను రద్దు చెయ్యండి అధికారులపై ఒత్తిడి చెస్తున్నారు.యూరియా పై ఎప్పుడైన సమీక్షించారా.! అంటూ మండిపడ్డారు. అలాగే రైతులు యూరియా కోసం చెప్పులను లైన్ లో పెట్టే పరిస్థితి కి రాష్ట్రాన్ని తయారు చేశారని,రెవిన్యూ అధికారులు మట్టి దందా లో వాటా దారులుగాఉంటున్నారని .రాబోయే స్థానిక ఎన్నికల్లో రెండు సంవత్సరాల కాలం లో ఎమ్మెల్యే అడ్డుకున్న పనులను,రద్దు పనులను,వాళ్ళ నాయకుల అరాచకాలను ప్రజలకు తప్పకుండా వివరిస్తాం అని ప్రజల తీర్పుతో అధికారపార్టీ నాయకులు ఆగడాలకు అడ్డుకట్ట వేస్తాం అంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో.ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరక్టర్,మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మాజీసర్పంచ్లు,ఎంపీటీసీ లు మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కనిపించకుండా పోయి మూడు రోజులు అయిన ఇంకా వీడని ఆర్మీ జవాన్ నవీన్ మిస్టరీ

- నేను చనిపోతున్న అని స్నేహితులకు ఫోన్లో చెప్పినట్టు సమాచారం
- ఉద్యోగం ఒత్తిడి వల్లనే ఇలా చేశాడు అంటున్న స్నేహితులు
- శ్రీశైలం డ్యాం సమీపంలో కనిపించిన ఆర్మీ జవాన్ నవీన్ కారు
- శ్రీశైలం డ్యాంలో గాలించిన కూడా దొరకని జవాన్ ఆచూకీ
- శ్రీశైలంలోని పోలీస్ స్టేషన్లలో సిసి పుటేజీలు చూస్తున్నట్టు సమాచారం







**తొలి అక్షరం /మరిపెడ జులై 14:** పూసల తండా కు చెందిన ఆర్మీ జవాన్ నవీన్ గత మూడు రోజుల నుండి కనిపించడం లేదు అయితే తను ఆత్మహత్య చేసుకుంటున్నట్టుగా ఫోన్లో తన స్నేహితులకు సన్నిహితులకు చెప్పినట్టు సమాచారం పూర్తి వివరాల్లోకి వెళితే మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం పూసల తండా కు చెందిన ఆర్మీ జవాన్ నవీన్ గత కొన్ని రోజులుగా ఉద్యోగంలో ఒత్తిడి ఎక్కువగా ఉంది అంటూ తన స్నేహితులకు బంధువులకు చెప్పినట్టు సమాచారం పని ఒత్తిడి వల్లనే తను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్టు వారి సన్నిహితుల ద్వారా తెలుస్తుంది అయితే గత నెల తన భార్య ఆపరేషన్ కోసం ఢిల్లీ నుంచి తన స్వగ్రామానికి వచ్చిన నవీన్ తన భార్యను ఆసుపత్రికి తీసుకెళ్లి శాస్త్ర చికిత్స చేయించాడు ఈ నెల 11వ తారీఖున ఢిల్లీకి వెళ్లాల్సి ఉండి కారులో శంషాబాద్ ఎయిర్పోర్ట్ కి వెళ్లాల్సిన నవీన్ అక్కడికి వెళ్లకుండా కుటుంబ సభ్యులకు ఒక్కసారిగా షాక్ ఇచ్చాడు కట్ చేస్తే ఫోన్ చేసి శ్రీశైలం వెళ్లి తాను చనిపోతున్నట్టు సమాచారం అందించాడు ఆ మాటతో కంగు తిన్న కుటుంబ సభ్యులు సన్నిహితులు బంధువులు వెంటనే హుటాహుటిన నవీన్ ని వెతుక్కుంటూ శ్రీశైలం బయలుదేరారు వారికి అక్కడ కార్లో సెల్ఫోన్ వదిలి వెళ్ళడం అలాగే అతడి కొన్ని ఐడి కార్డులు మరియు ఖాళీ మందు డబ్బా దొరికినట్టు తెలిపారు వారు శ్రీశైలం అడవి అంతా గాలించారు కానీ ఎక్కడ అతని ఆచూకీ లభించలేదు అన్నారు డ్యామ్ దగ్గర వాటర్ లో కూడా గజ ఈతగాళ్లతో వెతికించిన కూడా ఎలాంటి ఫలితం లేదు అన్నారు చివరిగా శ్రీశైలం పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో సిసి ఫుటేజ్ లు వెతుకుతున్నామని వాటి ఆధారంగా ఏమైనా సమాచారం దొరకవచ్చు అని చెబుతున్నారు ఏది ఏమైనా మంచి వయసులో ఉండి కష్టపడి జాబ్ సంపాదించుకొని సమాజానికి సేవ చేయాల్సిన అవకాశం వచ్చిన ఆర్మీ జవాన్ కనిపించకుండా పోయి ఇలా చేయడం పట్ల రాష్ట్ర ప్రజలందరూ విచారం వ్యక్తం చేస్తున్నారు అతను ఎక్కడ ఉన్నా సరే తిరిగి రావాలని ప్రజలందరూ ఆ దేవుడిని కోరుకుంటున్నారూ

# ప్రజావాణిలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇల్లు నిర్మించడం గురించి వినతిపత్రం

- అందచేసిన బిజెపి నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 14:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజున కలెక్టర్ ఆఫీస్ లో ప్రజావాణిలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇల్లు నిర్మించడం గురించి అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో వీర్లచెరువు వద్ద ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని ఆపాలని అక్కడ హిందూ దేవాలయాలైన పెద్దమ్మ గుడి, బీరప్ప గుడి, బ్రహ్మంగారి గుడి, బతుకమ్మ చెరువు పార్కింగ్ స్థలం గతంలో కేటాయించడం జరిగింది. ఆ ప్రభుత్వ స్థలంలో గతంలో ఇల్లు లేకున్నా ఖాళీ స్థాలనికి బీరప్ప గుడి బై సర్వే నెంబర్ వేసి ఇంటి నెంబర్ ఇవ్వడం జరిగింది. 713 సర్వే నెంబరు పూర్తిగా ప్రభుత్వ భూమి ఈ సర్వే నంబర్ లో ఇంటి నెంబర్ ఇచ్చిన పంచాయతీ కార్యదర్శిపై మరియు ఇల్లు లేని ఇంటి నెంబర్ కు ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేసిన ఇంటి నెంబర్ లేని స్థానికేతరులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన అధికారిపై చర్య తీసుకోవాలని ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చందా మహేందర్,మాజీ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తడిసి మల్లారెడ్డి, ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడిసాగర్, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటయ్య, బూత్ అధ్యక్షులు రాగటి మచ్చ గిరి, సాయిరెడ్డి చంద్రారెడ్డి, కే నరసింహ, బిజెపి నాయకులు ఆకుల రవీందర్, ఎండి అబ్బాస్, గాడిపెల్లి ఉదయ్, బండారు సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా పై దాడులు ఖండిస్తన్న సరైన పద్ధతి కాదు

- ఎన్ఎంఆర్ యువసేన బీసి మహాసభ రంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ




**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 15:** కొన్ని రోజుల కిందట మహా న్యూస్ ఛానల్ పైన ఇపుడు క్యూ న్యూస్ ఛానల్ పైన దాడులు ఎప్పటికీ ఆమోదయోగ్యం కాదని అవి సమాజంలో భయాన్ని, అశాంతిని సృష్టిస్తాయని ఎన్ఎంఆర్ యువసేన బీసి మహాసభ రంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ అన్ని అన్నారు.తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జాగృతి అనుచరులు దాడి చేసిన సంఘటనపై స్పందిస్తూ వారు సోమవారం ఒక ప్రకటనలో దాడులను ఖండించారు.ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ... హింసతో సమస్యలు పరిష్కారం కావని, పైగా అవి మరింత ఉద్రిక్తతను పెంచుతాయన్నారు.ప్రజలకు ఆదర్శంగా ఉండే నాయకులే, నైతిక విలువలు కోల్పోతున్నారు.వాళ్లు సంయమనం పాటించవలసిన అవసరం, బాధ్యత ఎంతైనా వుంది.. మీడియాపై దాడులు చేసే సహించమని షాద్ నగర్ ఏవీఎం శ్రీధర్ వర్మ ముదిరాజ్ అన్నారు.

# మత్తును వీడండి....మంచి మనుషులుగా జీవించండి

**● కొత్తూరు లోని సంకల్ప్ వెల్ఫేర్ సొసైటీలో న్యాయ సలహా కేంద్రం ఏర్పాటు ● మత్తు పదార్థాల బానిసలకు న్యాయం అందించే దిశగా న్యాయ సలహా కేంద్రం ఏర్పాటు ● జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సూచనలతో న్యాయ సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేసిన 16వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి ఆంజనేయులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 15:** మత్తు పదార్థాలకు బానిసలు కాకండి... మత్తు పదార్థాలను విడనాడండి... సమాజంలో మంచి మనుషులుగా జీవించండి అంటూ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు అదనపు జిల్లా జడ్జ్ పి ఆంజనేయులు అన్నారు. ఈరోజు కొత్తూరు మండల కేంద్రంలోని సంకలల్ప్ వెల్ఫేర్ సొసైటీ లో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు ఉచిత న్యాయ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారందరికీ పునరావసం కల్పించి, వారిని తిరిగి మత్తు పదార్థాల వైపు చూడకుండా , వారిలో పరివర్తన తీసుకువచ్చే విధంగా ప్రయత్నిస్తున్నదే కొత్తూరు మండల కేంద్రంలోని సంకల్ప్ సొసైటీ. సంకల్ప్ సొసైటీలో మండల న్యాయ సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన అనంతరం పి ఆంజనేయులు మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన మనిషి జీవితంలో జరిగే దుష్పరిణామాలను వివరిస్తూ, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా సమాజంలో మంచిగా బ్రతకాలంటూ, మత్తు పదార్థాల వ్యసనం వలన మన జీవితాలు పూర్తిగా సర్వనాశనం అవుతూ మన కుటుంబాలు రోడ్డున పడతాయని, ఆర్థికంగా పూర్తిగా నష్టపోతామని మత్తు పదార్థాల సేవనం వలన సమాజంలో సంఘ విద్రోహతనం విచ్చలవిడిగా పెరుగుతుందని, మానవత్వం నశిస్తుందని, సమాజం బాగుండాలంటే, అందులో మనము మనతో పాటు మన కుటుంబాలు కూడా బాగుండాలంటే మత్తు పదార్ధ సేవనాన్ని విడనాడాలని, మత్తు పదార్థాలకు బానిసలై కుటుంబాలు వదిలిపెట్టి వెళ్లిపోయిన వారిని అక్కున చేర్చుకుని వారిని తిరిగి మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్న సంకల్ప్ సొసైటీని అభినందించారు. అదేవిధంగా మత్తు పదార్థాలకు బానిసలైన వారికి న్యాయ రక్షణ జరిగే విధంగా, తగిన న్యాయ సలహాలు పొందే విధంగా నూతనంగా ఏర్పాటు చేసిన న్యాయ సలహా కమిటీ తగిన సలహాలు సూచనలు చేస్తూ వారికి న్యాయం జరిగే విధంగా తోడ్పడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకల్ప్ సొసైటీ సభ్యులతోపాటు న్యాయవాద భార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు శ్రీకాంత్ గౌడ్ పెబ్బే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద గూడూరు కాలేజ్‌కు హాస్టల్ ఏర్పాటు చేయాలి

**● అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో వినతి పత్రం ఇచ్చిన కేలోత్ సాయికుమార్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 14:** పెద్ద గూడూరు మండల కేంద్రంలో సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ (ఎస్ ఎం హెచ్) తక్షణమే ఏర్పాటు చేయాలని డిఎస్ఎఫ్ఐ (భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం)ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో కు వినతి పత్రం అందజేశారు. డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు సాయికుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలో పెద్ద మండలం అయినప్పటికీ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు హాస్టల్ లేకపోవడం చాలా బాధాకరమని, ఇతర గ్రామాల నుండి బస్సు సౌకర్యాలు లేక కళాశాలకు రావాలంటే అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ , గిరిజన శాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే లేదని అన్నారు. సుమారు రెండు వందల మంది విద్యార్థులు మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాల లో చదువుకోవడం కోసం వస్తున్నారు, కనీసం వాళ్ళకి బస్సు సౌకర్యం లేని గ్రామాల నుండి కళాశాలకు రావాలంటే అవస్థలు పడుతున్నారని వారి సమస్య పరిష్కారం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రజా పాలన అని చెప్పి ప్రజా వ్యతిరేక పాలన అందిస్తుందని అని అన్నారు. మారుమూల గ్రామాల నుండి విద్యార్థుల రాలేక మధ్యలోనే డ్రాప్ అవుట్ అవుతున్న పరిస్థితి ఉందని అంటే గిరిజన విద్యార్థులు చదువుకోకూడదా? వాళ్ల భవిష్యత్తు బంగారు బాటగా మార్చుకోకూడదా..? తక్షణమే పెద్ద గూడూరు మండల కేంద్రంలో కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించకపోతే. రాబోయే రోజుల్లో డిఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అమర నిరహారణ దీక్ష చేస్తామని. హాస్టల్ ఏర్పాటు కోసం తమ ప్రాణాలైనా వదిలేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బానోత్ దేవేందర్, తిరుపతి, వీరేష్, గణేష్, మోహన్, రాజు తదితర విద్యార్థులు పాల్గొన్నారు..

# మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆషాడ మాసం సంకష్టహార చతుర్థి పూజ వేడుకలు

**● ముఖ్య అతిథిగా వాసవి ఫైనాన్స్ చిట్ ఫండ్స్ అధినేత బండారు రమేష్**

**● ఈ చతుర్థి రోజు అన్నదాత రాకేష్**





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 15:** ఆషాడ మాసం సంకష్ట హర చతుర్థి పూజలు వినాయక గంజ్ గణపతి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. తదనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన,అభిషేకం నిర్వహించారు. రాకేష్ అన్నదాత ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బండారి రమేష్,సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మల గారి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకుడు వన్నాడ వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, ఏ అభిలాష్, అమరలింగేశ్వర ప్రవీణ్, మిరియాలం ప్రదీప్, అంతటి కోటిలింగం గౌడ్, పోలే రాజేశ్వర్, గోపాల్, శ్రీధర్, బిక్కుమల్ల శ్రీనివాస్ దంపతులు, ఆగిరు కృష్ణయ్య దంపతులు, శేఖర్ రెడ్డి దంపతులు, మాణిక్ ప్రభు రాధా దేవి దంపతులు, గజవాడ నరసింహులు, ఆర్యవైశ్య మాజీ అధ్యక్షుడు యంసాని శ్రీనివాస్, ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, గోవింద్, మహావీర్, రాజేష్ మాలాని, ఆలయ పూజారి పండిట్ రాజన్ శాస్త్రి,విష్ణు శాస్త్రి, మహిళలు పాల్గొన్నారు.

# ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు యదేచ్చగా ఇసుక అక్రమ రవాణా

**● ధర్మారెడ్డి గూడెం గ్రామస్థులు, రైతులు ఇసుక ట్రాక్టర్లను ఆడ్డుకుని అందోళన**








**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 14:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు యదేచ్చగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ధర్మారెడ్డి గూడెం గ్రామస్థులు, రైతులు ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళకి ఇసుక పర్మిషన్ ముసుగులో వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి ఇసుకను డంపు చేసి లారీలలో హైదరాబాదుకు తరలించి లక్షల రూపాయలు దండుకుంటున్నారని రైతులు ఆరోపించారు. ఆలేరు,రాజపేట రెవెన్యూ పరిదిలోని ఇసుకను అక్రమంగా యాదగిరిగుట్ట మండలంలోని మాసాయిపేట గ్రామానికి తరలిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుకను తరలించడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటి పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రామన్నపేట నియోజకవర్గ సాధన కోసం అఖిలపక్షాల ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల




**తొలి అక్షరం/రామన్నపేట జూలై 14:** రామన్నపేట లోని సుభాష్ సెంటర్లో ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికిఅఖిలపక్ష పార్టీల నాయకులు యువజన విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థుల తో కలిపి నియోజకవర్గ సాధన కోసం కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.. ఈ సందర్భంగా హాజరైన అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ 2008లో డీలిమిటేషన్ ఉందని రామన్నపేట నియోజకవర్గం రద్దు చేయడం జరిగింది . అయితే పునర్విభజనలో భాగంగా పాత నియోజకవర్గం అయిన రామన్నపేట ను, మళ్లీ నియోజకవర్గంగా చేయడానికి అన్ని విధాల అవకాశాలు, ఆఫీసులు, కోర్టు లు, డిగ్రీ కాలేజ్ ఉన్నందున మనందరం ఐక్య మత్యంతో ఉండి మన నియోజకవర్గ ఆకాంక్ష అందరికీ ఉందనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా కార్యక్రమాలు రూపొందించి మన నియోజకవర్గాన్ని సాధించుకోవాలని అఖిల పక్ష పార్టీల నాయకులు కోరారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య వహించగాకరపత్రాలు విడుదల చేసిన వారిలో నాయకులు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ సార్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, డీఎస్పీ జిల్లా అధ్యక్షులు, నల్ల నరేందర్ ,ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య ,బిజెపి మండల మాజీ అధ్యక్షులు పల్లపు దుర్గయ్య సిపిఐ జిల్లా నాయకులుఎర్ర రమేష్,టిడిపి మండల అధ్యక్షులు ఎండి ఫజల్,వర్తక వ్యాపారుల సంఘం నాయకులుపోతరాజు శంకరయ్య,ఉద్యమ నాయకులు రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య, పిఆర్పిఎస్ మండల అధ్యక్షులు వర్కాల గోపాల్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్,టిఆర్ఎస్వి నాయకులు జెట్టి శివప్రసాద్, వివిధ పార్టీల నాయకులుబత్తుల సత్తయ్య, బాలగోని గణేష్, శ్రీ రామోజీ నరసింహ చారి, బందెల అశోక్,బాలగోని నరసింహ, కళ్లెం రామచంద్రం, వీరమల్ల ముత్తయ్య, రాపోలు రమేష్, అమరేందర్ రెడ్డి,ఆకటి శంకర్, ఎర్ర బిక్షపతి, చినపాక రమేష్, కూనూరు కృష్ణ, ఆవుల నరేందర్, వీరమల్ల సత్యనారాయణ, ఎస్ తిరుమలేశ్, బాసాని రాజు, మధు,ఉపేందర్, శివ,కిరణ్‌జడల శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు గుంజే హనుమంతు మృతి

**● కుటుంబ సభ్యులను పరామర్శించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్, డా భూక్యా ఉమా మురళీ నాయక్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 14:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుడు గుంజే హనుమంతు గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమా మురళి నాయక్ వారి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. తెలంగాణ ఉద్యమంలో హనుమంతు చేసిన పోరాటాలు జిల్లా సాధించడంలో చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ హరి సింగ్, పట్టణ నాయకులు మహిళలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బడిబాట పట్టాలంటే ఆర్టీసీ ఉచిత బస్సు రావాల్సిందే

**తొలి అక్షరం/రామన్నపేట జులై 14:** తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జాక్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు విద్యార్థులు బడిబాట పట్టాలంటే ఆర్టీసీ ఉచిత బస్సులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రామన్నపేట మండల ఎమ్మార్వో కి మండల బీసీ ఎస్సీ ఎస్టీ ఆధ్వర్యంలో రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ . రాజ్యాధికార సాధన జాక్ ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు బందెల అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 26 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరిలో 90 శాతం మంది విద్యార్థులు తాము చదువుతున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్నారన్నారు. కాబట్టి ప్రతీ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి విద్యార్థులను స్కూలుకు తీసువెళ్లాలని అన్నారు. దీని ద్వారా వారి సమయం, శక్తి వృధా కాకుండా ఉంటుందని, చదువుపై మరింత శ్రద్ధ పెట్టడం వల్ల ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. ఈ డిమాండ్ ను వెంటనే నెరవేర్చకపోతే త్వరలో భారీ ధర్నాకు సిద్ధమవుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నల్ల నడుమరి గారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే బడిబాట కార్యక్రమంలో భాగంగా 10 గ్రామానికి 10 బస్సులు కేటాయించి విద్యార్థులకు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం సాయంత్రం స్నాక్స్ పెట్టి వాళ్ళను మేధావులుగా తీర్చిదిద్దాలని చెప్పేసి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ధర్మ సమాజ్ నాయకులు ఉపాధ్యక్షులు మల్లేష్ ప్రధానకార్యదర్శి జినుక గోవర్ధన్, దిలీప్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచి వెంటనే అమలు చేయాలి

- స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలి
- వికలాంగుల కార్పొరేషన్ ను బలోపేతం చేయాలి
- జూలై 17న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం ముట్టడి
- జూలై 23న సెర్ప్ కమిషనర్ కార్యాలయం ముట్టడి
- జాతీయ వికలాంగుల హక్కుల వేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 15:** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోవికలాంగుల పెన్షన్ 6000లకు పెంచి, వెంటనే అమలు చేయాలని,స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలని, వికలాంగుల కార్పొరేషన్ ను బలోపేతం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తీర్మాణాన్ని రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్ ప్రవేశపెట్టినారు. చర్చల అనంతరం తీర్మానం ఏకగ్రీవంగా అమోదించడం జరిగింది.పెన్షన్ పెంపు, నామినేటెడ్ పదవుల్లో ప్రాతినిధ్యం కోసం అసెంబ్లీలోచట్టం చేయాలని జూలై 17 న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం,జూలై 23 న సెర్ప్ కమిషనర్ కార్యాలయం ముట్టడి నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు టి జ్యోతి, టీడీపీ రాష్ట్ర నాయకులు పి సాయిబాబా, ఎన్పీడీవో రాష్ట్ర అధ్యక్షులు నల్గొండ శ్రీనివాస్, హిమోఫిలియా సొసైటీ అధ్యక్షులు రామారావు, శ్రీనివాస్, జాతీయ వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య హాజరై ప్రశాంగించారు. తెలంగాణ రాష్ట్రంలో 43.02 లక్షల మంది 12.2 శాతం వికలాంగులున్నారు. వీరిలో 7,51,429 మందికి సదరం సర్టిఫికెట్స్ ఉన్నవి. 4,90,044 లక్షల మందికి పెన్షన్స్ వస్తున్నాయి. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలు, 540 మండల పరిషత్లు, 130 మున్సిపాలిటీలు,13 మున్సిపల్ కార్పొరేషన్స్, 32 జిల్లా పరిషత్లు ఉన్నవి. తమిళనాడు, రాజస్థాన్, ఛత్తిసఘడ్ రాష్ట్రాల్లో స్థానిక సంస్థల్లో వికలాంగులకు నామినేటెడ్ పదవులు కల్పిస్తూ అసెంబ్లీలో చట్టాలు చేసి అమలు చేస్తున్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018, తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019 లకు సవరణలు చేసి ప్రతి స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేటెడ్ చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చట్టం చేయడం వలన రాష్ట్రంలో 26,568 మంది వికలాంగులకు నామినేటెడ్ పదవులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి అవుతున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయడం లేదు. తక్షణమే పెన్షన్ పెంచి, 2024 డిసెంబర్ నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రారంభం చేసిన ప్రజాపాలనలో చేయూత పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తులు చేసుకుంటే హెచ్ఐవి బాధితులకు మాత్రమే పెన్షన్స్ మంజూరు చేశారని మిగతా వాళ్లకు పెన్షన్స్ పెంచడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తున్నారని అన్నారు. పెన్షన్ పెంచకుండా ప్రభుత్వం వికలాంగులను మోసం చేస్తుంది. పెన్షన్ 6000లకు పెంచి 2024 జనవరి నుండి అమలు చేయాలని డిమాండ్ చేస్తుంది. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు 20,000 ప్రత్యేక అలవెన్స్ మంజూరు చేయాలి. వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్లో రాష్ట్ర విభజన జరిగిన తరువాత సుమారు 130 మంది ఉద్యోగులు ఉన్నారు. గడిచిన 11 సంవత్సరాలలో అనేక మంది ఉద్యోగులు పదవి విరమణ చేసిన తరువాత ప్రస్తుతం సుమరు 40 మంది లోపు ఉద్యోగులు ఉన్నారు. వికలాంగుల కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం వికలాంగులకు అందిస్తున్న అన్ని రకాల సహాయ పరికరాలు ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంది. కానీ ప్రభుత్వంకు కార్పొరేషన్ ను బలోపేతం చేయాలనే అలోచన లేకపోవడం వలన కార్పొరేషన్ నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉంది. క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం కార్పొరేషన్లో ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయడం, అవసరం అయిన నిధులు కేటాయించడం వలన కార్పొరేషన్ మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉంది. నిజామాబాదు, మహబూబ్ నగర్, నల్గొండ, కోఠి ఈఎన్ టి , నిమ్స్, గాంధీ, ఎంజీఎం వరంగల్ హాస్పిటల్ లలో ఉన్న టీసీపీసీ కేంద్రలను పున ప్రారంభం చేసి, అవసరం అయిన సిబ్బందిని నియమించాలి. ప్రస్తుతం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో మాత్రమే టీసీపీసీ కేంద్రాలు పని చేస్తున్న, వికలాంగులకు అవసరం అయిన పరికరాలు ఉత్పత్తి చేయడం లేదు. గతంలో ఉన్న టీసీపీసీ కేంద్రలలో పరికరాలు తయారు చేయడానికి చర్యలు తీసుకోవడం వలన సుమరు 250 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ప్రతి జిల్లాలో టీసీపీసీ లు ఏర్పాటు చేస్తే సుమారు 3000 మంది వికలాంగులకు ఉద్యోగాలు రావడానికి అవకాశం ఉంది. అందుకే వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేసి, టీసీపీసీలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం వికలాంగుల ఉద్యోగాలను గుర్తించి, వాటి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలి. టిఎస్పిఎస్సి ద్వారా భర్తీ చేస్తున్న అన్ని ఉద్యోగాల్లో వికలాంగులకు 4 శాతం రిజర్వేషన్స్ అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి. 2016 %ర్రాణ% చట్టం, నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్ చట్టాలను పటిష్టంగా అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాల్లో వికలాంగులకు 5 శాతం కేటాయించడంతో పాటు 25 శాతం అదనంగా ఇవ్వాలనే నిబంధనను కచ్చితంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది. రాష్ట్రంలో ఉన్న స్పెషల్ స్కూల్స్, స్పీచ్, హియరింగ్, అటిజం సెంటర్లలో ఫీజులు నియంత్రణ చేసి, అనుమతి లేని సెంటర్స్ పై చర్యలు తీసుకోవాలి. వికలాంగుల కోసం నిర్వహిస్తున్న పునరావాస కేంద్రలపై ప్రభుత్వం అజమాయిసి ఉండాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం జూలై 23 న జరిగే సెర్ప్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు కె వెంకట్, ప్రధాన కార్యదర్శి యం అడివయ్య పిలుపునిచ్చారు.

---

# ప్రజావాణి దరఖాస్తుల పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

- గ్రీవెన్స్‌లో దరఖాస్తులు
- సమర్పించిన ప్రజల యొక్క వినతులను అధికారులు పరిష్కరించాలని...జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 14:** సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ప్రజలనుండి వినతులను స్వీకరించారు.ఈసందర్బంగా పెద్దవంగర మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన శైలజ ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పొందిన ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుటకు స్థలం సరిపోక పోవడం వలన తన పేరు మీద ఉన్న వేరే స్థలంలో అట్టి సాంక్షన్ ఇప్పించగలరని కోరారు. గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకోవడానికి దూర ప్రాంతాల నుండి విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారని గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని కావున, అట్టి విద్యార్థుల కోసం సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య వారు కోరారు.బయ్యారం మండలం కోతగూడెం గ్రామానికి చెందిన బానోత్ రాములు తనకు బ్యాంకు వారు రుణమాఫీ చేయలేదని, అదే విధంగా బ్యాంకు లోన్ కొరకు దరఖాస్తు చేసుకోగా పై అధికారుల నుండి లెటర్ కావాలని అడుగుతున్నారని, దయచేసి బ్యాంకు వారికి లెటర్ ఇప్పించి లోను ఇప్పించగలరని కోరారు.గూడూరు మండలం సీతానాగారం గ్రామం భూక్య ధర్మ తండాకు చెందిన దారావత్ రాజీ భర్త తేజ్యా తన భర్త ఆక్సిడెంట్ లో చనిపోయాడని, రేషన్ కార్డులో నా పేరు వేరే వారి కార్డుపై తప్పుగా చేర్చినందున ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ కాలేదని, దయతో తనకు రేషన్ కార్డులోని తప్పును సరిచేసి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని కోరారు. మహబూబాబాద్ జిల్లా కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ జంపాల చక్రధర్, ప్రెస్ రిజిస్ట్రేషన్, ఆర్.ఎన్.ఐ అనుమతులు లేకుండా ఇస్తాను రీతిగా వార్తలు రాస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్న పత్రికలపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్బంగా వివిధ శాఖలకు సంబంధించి (189) దరఖాస్తులను సంబందిత శాఖ అధికారులకు చర్యలకై ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జెడ్.పి.సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, ఇంచార్జి సి.పి.ఓ అశోక్, ఏ.డి.సర్వే ల్యాండ్ నరసింహ మూర్తి, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డి.డి గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ఎల్.డి.ఎం యాదగిరి, డి.ఎం సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, ఇంచార్జి డి.డబ్ల్యూఓ శిరీష, ఎంప్లాయి మెంట్ అధికారి రజిత, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, డి.పి.ఓ హరిప్రసాద్,డి.హెచ్.ఓ మరియన్న, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, పెన్షన్ అధికారి శంకర్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ మోహన్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, వివిధ మండలాల తహసీల్దార్లు, సిబ్బందిలు పాల్గొన్నారు.

---

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు

- బోనాల ఏర్పాట్లపై గ్రామస్తులతో చర్చించిన చందు నాయక్



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 15:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మాజీ సర్పంచ్ సుమిత చందు నాయక్ తెలిపారు. సోమవారం ఫరూక్ నగర్ మండల పరిధిలోని ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీలో మాజీ ఎంపిటిసి రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ సుమితా చందు నాయక్ ల ఆధ్వర్యంలో గ్రామస్తులతో పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాల ఉత్సవాలు అని తెలిపారు. గ్రామదేవతలకు బోనం రూపంలో నైవేద్యం సమర్పిస్తే ఆ గ్రామం కలకాలం చల్లంగా ఉండే అవకాశం ఉంటుందని గ్రామస్తుల ప్రగాఢ నమ్మకం. దాంతోనే ప్రతి ఏడాది ఆషాడమాసంలో చివరివారం బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలోని పోచమ్మ, మైసమ్మ అమ్మవార్లకు బోనాలతో పాటు మొక్కులను చెల్లించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఉన్న ఆలయాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. జూలై 20, 21వ తేదీలలో గ్రామంలో బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని, ఎందుకు గ్రామస్తులందరూ సహకరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భోగ్యనాయక్, తిరుపతయ్య, ఈర్ల రాములు, రాజు, రంగంపల్లి చంద్రయ్య, వెంకటేష్, ఈర్ల శీను లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

---

# జర్నలిస్ట్ ఎం.డి ఖాజాపాషా కారు అద్దాలు ధ్వంసం..




- అర్ధరాత్రి అగంతకుడి నిర్వాకం..
- నిజాలు రాస్తున్నందుకే టార్గెట్ చేశారా..?
- పోలీసులకు ఫిర్యాదు చేయనున్న కేపీ



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 14:** నిత్యం తన అక్షరాల ద్వారా అభ్యుదయాన్ని సృష్టిస్తూ జర్నలిస్టుగా నిజాలను నిర్భయంగా రాస్తున్న ఎం.డి ఖాజాపాష (కేపీ) తార్ జీప్ కారు అద్దాలను ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి ధ్వంసం చేశారు. ఇటీవల పలు అంశాల మీద ఆసక్తికరమైన కథనాలను అందిస్తూ నిజాలు నిర్భయంగా రాస్తున్న జర్నలిస్ట్ కెపి వార్తల్లో నిలిచాడు. దీనితో అతనిపై అక్కసు తోనే ఎవరో ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటారని భావిస్తున్నారు. కేపీ ఇంటి పక్కన గల పార్కింగ్ స్థలంలో చాలా కార్లు పదుల సంఖ్యలో నిలబడి ఉంటాయి. కానీ ప్రత్యేకంగా కేపీ కారును మాత్రమే టార్గెట్ చేసి అద్దాలను పగలగొట్టారు. వాహనం వెనుక భాగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. 12 గంటలు దాటక సిసి ఫుటేజ్ లో నమోదైన అంశాలను పరిశీలిస్తే ఆ సమయంలో కుక్కలు కారు వద్దకు వచ్చి అరిచాయి. కారు అద్దాన్ని దోహదం చేసిన శబ్దాలు పెద్దగా వినిపించాయి. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కేపీ తెలిపారు. జర్నలిస్ట్ కేపీ వాస్తవాలు వెలుగులోకి తెస్తున్నందుకే తట్టుకోలేని కొందరు నాయకులు ఈ విధ్వంసానికి పాల్పడి ఉంటారని, వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి. కాగా దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కేపీ తెలిపారు.

---

# ‘డయల్ యువర్ కమీషనర్”లో పలు సమస్యల పరిష్కారం దిశగా చర్యలు

**తొలి అక్షరం/పరకాల, జూలై 14:** పురపాలక సంఘం పరకాల కార్యాలయంలో పట్టణ ప్రజల సమస్యలు తెలియజేయుటకు ప్రతి సోమవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు “డయల్ యువర్ కమీషనర్” కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించారు. ప్రజలు వారి సమస్యలపై కమీషనర్ కి చరవాణి ద్వారా తెలియజేశారు. స్పందించిన కమిషనర్ సమ స్యల పరిష్కారానికి అధికారులను సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఇందులో డాక్టర్ ఎన్ విద్యాసాగర్ 21వ వార్డు జయ టాకీస్ రోడ్డు, తేది: 07.07.2025 “డయల్ యువర్ కమిషనర్” చెప్పిన సమస్యలు పరిష్కారం కాలేదని దృష్టికి తీసుకురాగా.., ఫీల్డ్ పరిశీలన చేసి సమస్య పరిష్కరించుటకు చర్యలు చేపట్టగలమని తెలిపారు. అదే విధంగా నల్లెల్ల అనిల్ కుమార్, 7వ వార్డు సీతారాంపురం 7వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ కంప్లీట్ అయ్యి ఉత్తర్వులు రాని వాటి గురించి కమిషనర్ దృష్టికి తీసుకుపోగా.., సంబంధిత సెక్షన్ అధికారులతో మాట్లాడి ఉత్తర్వుల సమాచారం తెప్పించుటకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.అలాగే ఏ.సి.పి కార్యాలయ కానిస్టేబుల్ 4వ వార్డు ఏ.సి.పి కార్యాలయంలో పెరిగిన చెట్ల కొమ్మలు, గడ్డి పొదులు, తొలగించి క్లియర్ చేయించుట గురించి కోరగా..,సంబంధిత సానిటరీ జవాన్, శానిటేషన్ సిబ్బందిని పంపించి అట్టి పనులు చేయగలమని తెలిపారు. దార్న వేణుగోపాల్ 9వ వార్డు శ్రీనివాస కాలనీ, శ్రీనివాస కాలనీలో మత్తటి కాల్వ పూటిక పని లలిత హాస్పిటల్ నుండి కల్వర్టు నుండి కృష్ణారెడ్డి ఇంటి వరకు హిటాచితో క్లియర్ చేయిం చాలని, శ్రీనివాస కాలనీలోని అన్ని డ్రైనేజీలు క్లియర్ చేయించాలని కోరగా హిటాచితో మత్తడి కాలువ లో పేరుకుపోయిన పూడిక తీయించుటకు సంబంధిత ఏఈకి సూచనలు జారీ చేశారు. డ్రైనేజీ క్లియర్ చేయుటకు సంబంధిత సిబ్బందిచే క్లియర్ చేయుటకు కమిషనర్ సుష్మ తగిన ఆదేశాలు ఇచ్చారు.